


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
EVENING EDITION
4:00 PM గురువారం 22-09-2022 పేజీలు:2

## హైదరాబాద్‌లో వర్షం



హైదరాబాద్‌లో అక్కడక్కడ వాన కురుస్తున్నదిగురువారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉన్నది. మబ్బులు క్రమంగా నగరం మొత్తం విస్తరించడంతో వానకురుస్తున్నది.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఈశాన్య మధ్యప్రదేశ్ పరిసర ప్రాంతాల వద్ద స్థిరంగా కొనసాగుతున్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాగల 48 గంటల్లో పశ్చిమ వాయవ్య దిశగా కదలనుందని, ఈనెల 25 వరకు పలు ప్రాంతాల్లో మోస్తరు వానలు కురిసే వీలున్నదని తెలిపింది.



# జింఖానా గ్రౌండ్స్
# టికెట్ల కోసం రభసా
## ఇండియా-ఆసీస్ మూడో టీ20 మ్యాచ్ ఈ నెల 25న

ఈ నెల 25 ఆదివారం హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో భారత్, ఆస్ట్రేలియా మధ్య మూడో టీ20 మ్యాచ్ జరగనున్న సంగతి తెలిసిందే. సుమారు రెండున్నరేళ్ల తర్వాత ఈ స్టేడియంలో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ జరుగుతుండటంతో అభిమానులు టిక్కెట్ల కోసం పడిగాపులు కాస్తున్నారు. నగరంలోని జింఖానా మైదానంలో ఈరోజు ఉదయం 10 గంటల నుంచి ఈ మ్యాచ్‌కు టిక్కెట్ల విక్రయాలు ప్రారంభమయ్యాయి. క్రికెట్ అభిమానులు అర్ధరాత్రి నుంచే టిక్కెట్ల కోసం బారులు తీరారు. టిక్కెట్ల సమయానికి జింఖానా గ్రౌండ్‌లోని కౌంటర్ వద్దకు అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావడంతో తొక్కిసలాట జరిగింది. ఈ క్రమంలో పరిస్థితి అదుపు తప్పడంతో ఉద్రిక్తత నెలకొంది. దీంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసులు లాఠీచార్జి చేశారు. పరిస్థితి సద్దుమణిగినప్పటికీ, చాలా మంది అభిమానులకు టిక్కెట్లు రాలేదు. టికెట్లకు సంబంధించి హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు తెలంగాణ క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పూర్తి మార్గదర్శకాలను జారీ చేసిన సంగతి తెలిసిందే. బ్లాక్ టిక్కెట్ల వ్యవహారంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి టికెట్ లెక్కాపత్రం తప్పకుండా తనకు తెలియపరచాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. మ్యాచ్ టిక్కెట్ల విషయంలో తెలంగాణ రాష్ట్రం పరువు తీయకూడదు. నల్లకుబేరులకు పాల్పడే వారిపై చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. లేదంటే టిక్కెట్ల కోసం బారులు తీరే అభిమానుల ఆగ్రహానికి అంతు ఉండదు. హెచ్‌సీఏ యాజమాన్యం పై మండిపడుతున్నారు. మరికొందరు ట్విట్టర్‌లో అజారుద్దీన్‌ను టార్గెట్ చేస్తూ అనుచితంగా ట్వీట్లు చేస్తున్నారు. ఎలాగోలా టికెట్ దక్కిందన్న ఆనందంతో కొందరు తమ టికెట్ ఫొటోలను పోస్ట్ చేస్తున్నారు.




## దేశవ్యాప్తంగా ఎన్ఐఏ సోదాలు..
# 100 మంది అరెస్ట్

దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పీఎఫ్ఐ కార్యకలాపాలపై ఎన్ఐఏ అధికారులు సోదాలు చేస్తున్నారు. తీవ్రవాద సంస్థలతో సంబంధం ఉందన్న సమాచారం నేపథ్యంలో ఇస్లామిక్ సంస్థ పీఎఫ్ఐ (పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా)కి చెందిన వంద మందిని ఎన్ఐఏ (జాతీయ దర్యాప్తు సంస్థ) అరెస్టు చేసింది. బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు జరిపిన దాడుల్లో మొత్తం వంద మందికిపైగా నిందితులను అరెస్టు చేశారు. ఎన్ఐఏతోపాటు, ఈడీ, వివిధ రాష్ట్రాల పోలీసులు కలిపి 13 రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహిస్తున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, బిహార్, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, కర్ణాటకతోపాటు మొత్తం 13 రాష్ట్రాల్లోని వంద స్థావరాల్లో ఈ సోదాలు జరుగుతున్నాయి.

## జింఖానా ఘటనపై తెలంగాణ
# ప్రభుత్వం సీరియస్

జింఖానా ఘటనపై తెలంగాణ ప్రభుత్వం సీరియస్ అయ్యింది. ఘటనపై వివరణ ఇవ్వాలని హెచ్ సీఏ అధికారులను రాష్ట్ర క్రీడాశాఖమంత్రి ఆదేశించారు. టికెట్ల విక్రయానికి సంబంధించిన సమాచారంతో సమీక్షకు రావాలని, హెచ్ సీఏ అధ్యక్షుడు అజారుద్దీన్ సహా అధికారులు రావాలని ఆదేశించారు. ఈ నెల 25న జరగనున్న, భారత్, ఆస్ట్రేలియా మ్యాచ్ టికెట్ల కోసం భారీ సంఖ్యలో ఫ్యాన్స్ రాగా, తొక్కిసలాట జరిగి పలువురికి గాయాలైన విషయం తెలిసిందే.

## అక్రమంగా తరలిస్తున్న
# బంగారం పట్టివేత




అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని ఎయిర్ పోర్టు లో కస్టమ్స్ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. ఎయిర్ ఇండియా - 952 విమానంలో దుబాయ్ నుంచి వచ్చిన మహిళ కదలికలను అనుమానించిన అధికారులు ఆమెను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తన లోదుస్తుల్లో దాచుకుని తీసుకొచ్చిన 300 గ్రాముల బరువు కలిగిన మూడు బంగారు బిస్కెట్లు బయటికి తీశారు. బంగారం విలువ 15. 45 లక్షలు ఉంటుందని అధికారులు నిర్ధారించారు. ఈ మేరకు నిందితురాలిని అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికకు
# షెడ్యూల్ విడుదల

ఏఐసీసీ అధ్యక్ష ఎన్నికకు గురువారం షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 24 నుంచి 30 వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. అక్టోబర్ 1వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుంది. అక్టోబర్ 8వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. అక్టోబర్ 17న ఎన్నిక జరగనుంది. అక్టోబర్ 19న కౌంటింగ్ జరగనుంది. రాహుల్ గాంధీ సహా రేసులో ఎవరెవరు ఉంటారన్న దానిపై ఉత్కంఠ ఏర్పడింది.

# చిత్తూర్‌లో చంద్రబాబు ప్రవర్తన హాస్యాస్పదం



కుప్పం గొడవల్లో అరెస్టయిన తెలుగుదేశం నాయకులను పరామర్శించడానికి మంగళవారం చిత్తూరు జైలుకు వచ్చిన టీడీపీ అధినేత ఏ మాత్రం మారలేదని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. 1989 డిసెంబర్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం సీటు తన సొంతమన్నట్టు టీడీపీ మాజీ సీఎం మాట్లాడడం– ప్రపంచవ్యాప్తంగా తెలిసిన 'గ్లోబల్' నాయకుడు ఇప్పడు ఎంతటి 'లోకల్' నేతగా మారిపోయాడు? అనే అనుమానం రేకెత్తిస్తోంది. రాష్ట్రస్థాయి నాయకులను ముఖ్యంగా ముఖ్యమంత్రి, మాజీ సీఎంలను వారు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాలతో గుర్తుంచుకోవడం చంద్రబాబుతోనే మొదలైంది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రముఖుల నియోజకవర్గాలకు ఎనలేని ప్రాధాన్యం ఇవ్వడం వాంఛనీయం కూడా కాదు. 'నేను మీ అసెంబ్లీ స్థానానికి నీళ్లిస్తే, నా కుప్పం నియోజవర్గానికి ఎం చేశారు?' అనే ధోరణి చంద్రబాబు స్థాయిని మరింత దిగజార్చేలా ఉంది అని అయన వాపోయారు.



## ఒకే కాన్పులో
# నలుగురు జననం

ఒడిశాలోని సోనేపూర్‌కు చెందిన కుని సునా అనే మహిళ ఒకే కాన్పులో నలుగురు పిల్లలకు జన్మనిచ్చింది. సంభాల్‌పూర్‌లోని ప్రభుత్వాసుపత్రిలో ఆమె నలుగురు పిల్లలకు జన్మనిచ్చింది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో కవల ఆడపిల్లలు పుట్టారని, మళ్లీ 2.02 గంటలకు మరో పాపకు, 2.04 గంటలకు ఒక బాబు పుట్టాడని వైద్యులు తెలిపారు. నలుగురు పిల్లలు పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని వెల్లడించారు. కొద్దిగా బరువు తక్కువగా ఉన్నారని చెప్పారు.

## పెండింగ్ కేసులు తగ్గించేందుకు
# కృషి చేయాలి: ఎస్పీ



వనపర్తి జిల్లాలో పెండింగ్ కేసులు తగ్గించేందుకు అధికారులు సమర్థవంతంగా పని చేయాలని జిల్లా ఎస్పీ అపూర్వ రావు సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించి స్టేషన్ల వారీగా నేరాల నియంత్రణ , పెండింగ్ కేసులు, కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో నమోదైన పరిశీలనగా ఉన్న కేసుల గురించి తెలుసుకొని వాటిని ఎలా పరిష్కరించాలో సిబ్బందికి సూచనలు , సలహాలు చేశారు. పెండింగ్ కేసులపై రోజు పర్యవేక్షణ ఉండాలని డిఎస్పి కి సూచించారు. సిసి కెమెరాలతో భద్రత, ప్రమాణాలు పెరుగుతున్న నేపథ్యంలో గ్రామాలలో వాటి ఏర్పాటుకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.

## ఆర్టీసీ ఉద్యోగులపట్ల, జగన్‌కి
# మొదటి నుంచి సానుకూలత



ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమమే సీఎం వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. అందుకే ఆర్థికభారమైనప్పటికీ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారన్నారు. విజయవాడలో నిర్వహించిన నేషనల్ మజ్దూర్ యూనిటీ(ఎన్ఎంయూ) రాష్ట్ర మహాసభల్లో ఆయన ప్రసంగించారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు అండగా నిలిచిందన్నారు.ఎన్నో ఏళ్లుగా ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తోందన్నారు. స్టాఫ్ రిటైర్మెంట్ బెనిఫిట్ పథకం పునరుద్ధరణ, పాత పద్ధతిలో ఆర్టీసీ ఉద్యోగులకు మెడికల్ పాలసీ అమలు తదితర అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తోందని చెప్పారు. ఆర్టీసీ చైర్మన్ ఎ.మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కుటుంబానికి ఆర్టీసీ ఉద్యోగులపట్ల మొదటి నుంచి సానుకూలత ఉందన్నారు. 2004లో తీవ్ర నష్టాల్లో ఉన్న ఆర్టీసీని వైఎస్సార్ ఆదుకున్నారని గుర్తుచేశారు.



## బ్లాక్ అవుట్ ఫిట్‌లో
# జరీన్ ఖాన్

బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ తో 'వీర్' సినిమాతో కెరీర్ ప్రారంభించిన నటి జరీన్ ఖాన్ ఈరోజు చాలా అరుదుగా ప్రాజెక్టుల్లో కనిపించింది. తన నటన కంటే తన లుక్స్ కారణంగానే ప్రజల దృష్టిని ఆకర్షించింది . ఈ నటి చాలా సినిమాల్లో భాగమైంది, కానీ జరీన్ కలలుగన్న విజయాన్ని అందుకోలేకపోయింది. బాగా, అయినప్పటికీ, ఆమె ఖచ్చితంగా వెలుగులో ఉంటుంది. జరీన్ తన అభిమానులతో కనెక్ట్ అవ్వడానికి సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తరచుగా ఆమె తన వ్యక్తిగత మరియు వృత్తి జీవితంలోని సంగ్రహావలోకనాలను అభిమానులతో పంచుకుంటుంది. అటువంటి పరిస్థితిలో, అభిమానులు ఆమె కొత్త ఫోటోల కోసం ఎదురుచూడడమే కాకుండా, ఆమె ఫాలోవర్ల జాబితా కూడా నిరంతరం పెరుగుతోంది. ఇప్పుడు మళ్లీ తన స్టైల్‌తో అభిమానులకు హార్ట్‌బీట్ పెంచేసింది.జరీన్ తన ఇన్‌స్టాగ్రామ్ పేజీలో చాలా ఫోటోలను షేర్ చేసింది. ఈ చిత్రాలలో ఆమె బోల్డ్ లుక్ కనిపిస్తోంది. ఈ ఫోటోషూట్ కోసం జరీన్ బ్లాక్ కలర్ ఫుల్ స్లీవ్స్ థాయ్ హై స్లిట్ గౌను ధరించలేదు.



## ప్లాస్టిక్ నిర్మూలనలో భాగస్వాములు కావాలి

ప్లాస్టిక్ నిర్మూలనలో గ్రామపంచాయతీలు భాగస్వాములు కావాలని డివిజనల్ పంచాయతీ అధికారి లత అన్నారు. బుధవారం వీణవంక గ్రామపంచాయతీ పరిధిలో ప్లాస్టిక్ నిర్మూలనపై గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీణవంక మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లను వాడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటుగా, జరిమానా విధించనున్నట్లు తెలిపారు. నిషేదిత ప్లాస్టిక్ వస్తువులు విక్రయిస్తే రూ. 500ల జరిమానా విధించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ప్రభాకర్, సర్పంచులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
EVENING EDITION



## పేరు మార్చి సాధించేది ఏమిటి?

ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పేరులో మార్పు చేయడం ద్వారా ఏమి సాధించాలనుకొంటున్నారో రాష్ట్ర పాలకులు సహేతుకమైన వివరణ ఇవ్వాలి అని జనసేన పార్టీ అధ్యక్షులు , పవన్ కళ్యాణ్ డిమాండ్ చేసారు. ఈ విషయంపై స్పందించిన అయన మాట్లాడుతూ... ఎన్టీఆర్ బదులుగా వైఎస్సార్ అని పెడితే విశ్వ విద్యాలయంలోనూ, రాష్ట్రంలోనూ వైద్య వసతులు మెరుగైపోయాతాయా? రాష్ట్రంలో వైద్య వసతులు ప్రమాణాలకు తగ్గ విధంగా లేవు అనేది వాస్తవం. ఏ ప్రభుత్వ ఆసుపత్రిలోనూ తగినన్ని పడకలు లేవు... సిబ్బంది అందుబాటులో లేరు. ఔషధాలు ఉండవు కోవిడ్ సమయంలో మాస్కులు అడిగినందుకే డా.సుధాకర్ గారిని వేధించడంతో.. మానసిక వ్యధకి లోనై మరణించిన విషయాన్ని రాష్ట్ర ప్రజలు ఇంకా మరచిపోలేదు. మెరుగుపరచాల్సిన మౌలిక వసతులను వదిలిపెట్టి విశ్వ విద్యాలయం పేరు మార్చడంలో అర్థం లేదు. ప్రజల దృష్టిని పక్కదోవ పట్టించేందుకో... కొత్త వివాదాలు సృష్టించేందుకో వైసీపీ ప్రభుత్వం చేసిన ప్రయత్నంలా ఉంది. పాలకులు మారినప్పడల్లా పేర్లు మార్చుకుంటూ వెళ్లే ప్రజలకు ఒరిగేదేమీ ఉండదు. పేర్లు మార్చాలి అనుకొన్న పక్షంలో విశాఖలోని కింగ్ జార్జ్ ఆసుపత్రి పేరు మార్చవచ్చు కదా. ఆ పేరు ఇంకా బ్రిటిష్ వాసనలతో ఉంది. స్వాతంత్ర్య అమృతోత్సవాలు చేసుకున్నాం కాబట్టి విశాఖ కేజీహెచ్ పేరు మార్చి వైద్య ప్రముఖులలో ఒకరి పేరు పెట్టండి. ఈ పాలకులకు యల్లాప్రగడ సుబ్బారావు గారి పేరు తెలుసా? ప్రపంచ ప్రఖ్యాత వైద్య శాస్త్రజ్ఞుల్లో ఒకరైన దివంగత యల్లాప్రగడ సుబ్బారావు గారి పేరయినా ఈ పాలకులకు తెలుసా? వైద్య విశ్వ విద్యాలయానికి ఆ రంగంలోని ప్రముఖుల పేరు పెట్టాలనే చిత్తశుద్ధితో కూడిన ఆలోచన ఉండి
ఉంటే యల్లాప్రగడ సుబ్బారావు గారి పేరును పరిగణించేవారు. బోదకాలు, టైఫాయిడ్ లాంటి రోగాలకు మందులు కనుగొని ప్రపంచానికి అందించిన గొప్ప శాస్త్రవేత్త, మన తెలుగు వారైన యల్లాప్రగడ సుబ్బారావు గారి పేరుని కనీసం ఒక్క సంస్థకైనా ఈ పాలకులుపెట్టారా? ఇంట్లోవాళ్ల పేర్లు ప్రజల ఆస్తులకుపెట్టే ముందు - ప్రజల కోసం జీవితాలను ధారపోసిన మహనీయుల గురించి పాలకులు తెలుసుకోవాలి అని హితవు పలికారు.

## రోడ్డుపై విద్యార్థుల ఫైటింగ్.. ఢీకొట్టిన కారు



యూపీలోని ఘజియాబాద్ లో రోడ్డుపై ఫైటింగ్ చేస్తున్న విద్యార్థులను ఓ కారు ఢీకొట్టింది. మసూరిలోని ఓ ప్రైవేట్ కళాశాలలో బుధవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో సీనియర్, జూనియర్ విద్యార్థుల మధ్య గొడవ జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కాలేజీ బయట రెండు గ్రూపులు గొడవ పడుతుండగా, ఓ కారు అతివేగంతో వచ్చి ఇద్దరు విద్యార్థులను ఢీకొట్టి కింద పడేలా చేసింది. అయితే, వారు వెంటనే లేచి మళ్లీ గొడవకు దిగారు. దాదాపు 20 మంది యువకులు గొడవకు దిగారని, ఆరుగురిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు.

# గిరిజనులకు తప్పని కష్టాలు



రోడ్డు సౌకర్యం లేక వారం రోజులు వ్యవధిలో ఇద్దరు చిన్నారులు మృతి చెందిన సంఘటన దేవరాపల్లి మండలంలో చోటు చేసుకుంది. దేవరాపల్లి మండలం, చింతలపూడి పంచాయతీ సివారు వీలబద్రపేట గ్రామంలో వారం రోజులు వ్యవధిలో రోడ్డు సౌకర్యం లేక మేరుగైన వైద్య అందక గమ్మెల ప్రవీణ్, సూకురిచిన్నారి ఇద్దరు చిన్నారులు మృతి చేందారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న తెలిపారు ఈ మేరకు గురువారం ఆయన ప్రకటన విడుదల చేశారు. అలాగే గురువారం గమ్మెల కావ్య అనే చిన్నారికి ఆరోగ్యం బాగలేక పోవడంతో 108 వాహనానికి పోన్ చేయగా గ్రామంలోకి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో దాదాపుగా కిలోమీటారు దూరం చేతులు మీదుగా మోసుకోచ్చి, కాశీపురం రోడ్డుపై అడ్డంగా రాళ్ళు కుప్పలు వేయడంతో వీరభద్రం పేట జంక్షన్ నుండి సీతం పేట వరకు ఐదు కిలోమీటార్లు దూరం బైకపై తీసుకువచ్చి 108 వాహనానికి ఎక్కించారని తెలిపారు,
ఇన్ని కష్టాలు పడుతున్న ప్రభుత్వానికి, అధికారులకు కనీసం పట్టడం
లేదన్నారు. 75 ఎళ్ళు స్వాతంత్ర్య పండగ చేసుకున్న ప్రభుత్వానికి గిలిజనులకు కనీసం రోడ్డు సౌకర్యం కల్పించకపోవడం దారునమన్నారు. అసెంబ్లీలో రెండు రోజులు విద్యా, వైద్యం, రోడ్లు, నాడు నేడు పనులపై సుదీర్ఘమైన చర్చలు జరిపిన ప్రభుత్వ, గిరిజనులు ప్రాణాలు పట్ల లెక్కలేదన్నారు, ఫలితంగా డోలిమొతలు, మరణ మృదంగాలు తప్పడం లెదన్నారు.
జంతువులు ప్రాణాలకు ఉన్న విలువ కూడా గిరిజనులు ప్రాణాలకు లేదా అని ప్రశ్నించారు. రెండు రోజులు క్రితం శంకరం పంచాయతీ కొత్తవలసలో చివేరికొండ లరావు కు వైద్యం అందక చనిపోయారని పేర్కొన్నారు.



## టిక్ టాక్ ప్రేమ..
# భర్తకు రెండో పెళ్లి చేసిన భార్య

ఏపీలోని తిరుపతి జిల్లాలో ఓ మహిళ తన భర్తకు రెండో పెళ్లి చేసింది. ప్రేమించిన అమ్మాయిని పెళ్లి చేసుకోలేక పోయానన్న బాధతో ఉన్న భర్త కోర్కెను తీర్చింది ఆ భార్య. ఆమెది ఆదర్శం అనాలో, లేక అనాలోచితంగా చేసిన పిచ్చి పని అనాలో తెలియదు. కానీ ఆ ముగ్గురు మాత్రం ఇప్పడు హ్యాపీగా ఉంటామంటున్నారు. తమ మధ్య మన స్పర్థలేవీ లేవంటున్నారు. నెల్లూరు జిల్లా డక్కిలి అంబేద్కర్ నగర్ కు చెందిన కల్యాణ్ కు ఇటీవలే విమలతో వివాహం అయింది. వారిద్దరూ టిక్ టాక్ లో మంచి ఫాలోవర్లను కలిగి ఉన్నారు. ఇద్దరూ బాగా టిక్ టాక్ లు చేసేవారు. ఇప్పడది బ్యాన్ కావడంతో ఇతర సోషల్ మీడియా యాప్ లలో యాక్టివ్ గా ఉంటున్నారు. ఇది పెద్దలు కుదిర్చిన వివాహం. అయితే పెళ్లి తర్వాత భర్త కాస్త మూడీగా ఉండటం గమనించింది విమల. కారణం అడిగితే చెప్పేవాడు కాదు, కానీ ఒకరోజు నిత్యశ్రీ ఎంట్రీతో విమలకు సీన్ అర్థమైంది. కల్యాణ్ ప్రేయసి నిత్యశ్రీ. నిత్యశ్రీ కూడా టిక్ టాక్ తో పాపులర్. అప్పట్లో టిక్ టాక్ తోనే వీరి ప్రేమ చిగురించింది. ఆ తర్వాత వివిధ కారణాల వల్ల కలవడం కుదర్లేదు. ఫోన్ కాంటాక్ట్ కూడా తెగిపోయింది. చివరకు ఆమెను మరచిపోయి విమలను పెళ్లి చేసుకున్నాడు కల్యాణ్. కాపురం చేస్తున్నాడు. సడన్ గా ఇప్పడు నిత్యశ్రీ ఎంట్రీ ఇచ్చింది. మేటర్ నేరుగా విమలతోనే చెప్పింది. తామిద్దరం గతంలో ప్రేమించుకున్నామని, ఆయన్ను వదిలి ఉండలేనని ఏడ్చేసింది. ఎలాగైనా తామిద్దర్ని ఒకటి చేయాలని వేడుకుంది. ఇక్కడ విమల రియాక్షన్ విచిత్రంగా ఉంది. తన భర్త కల్యాణ్ కి ఆయన ప్రేయసి నిత్యశ్రీని ఇచ్చి పెళ్లి చేసేందుకు విమల రెడీ అయింది అయితే తాను కూడా వారితోనే కలసి ఉంటానంది. ఈ ప్రపోజల్ నిత్యశ్రీకి నచ్చింది. కల్యాణ్ కూడా డబుల్ బొనాంజా కావాలనే అనుకున్నాడు. మొదటి పెళ్లాం చేతుల మీదుగా రెండో పెళ్లి చేసుకున్నాడు. ఇప్పడు ముగ్గురూ కలిసి హ్యాపీగా ఉంటామంటున్నారు. పెళ్లి ఏర్పాట్లన్నీ మొదటి భార్యే చూసుకోవడం ఇక్కడ విశేషం. తన భర్త రెండో పెళ్లికి ఆమె పెళ్లి పెద్దగా వ్యవహరించింది. తన భర్తను, ఆయన ప్రేయసిని గుడికి తీసుకెళ్లి పెళ్లి చేసింది. వారిద్దరితో కలసి ఫొటోలు కూడా దిగింది.



## బాలిక పై అత్యాచారం..
# నగ్నంగా నడిపారు

యూపీలోని మొరాదాబాద్ లో దారుణం జరిగింది. ఐదుగురు యువకులు బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ తర్వాత ఆమెను నగ్నంగా ఇంటికి పంపారు. బాలిక రక్తస్రావమవుతూ రోడ్డు వెంట నడుచుకుంటూ వెళ్తుంటే కనీసం ఎవరూ ఆమెకు సాయపడలేదు. దీనికి సంబంధించిన వీడియో వైరల్ గా మారింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఈటెల సమక్షంలో
# చేరికలు

బిజెపి నాయకులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సమక్షంలో పలువురు బీజేపీ పార్టీలో చేరారు. ఆదిలాబాద్ జిల్లా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రజాగోస- బిజెపి భరోసా యాత్రలో భాగంగా రెండవ రోజు జైనథ్ మండలంలో ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ పర్యటించారు. ఇందులో భాగంగానే మండలంలోని ఆనంద్ పూర్ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్, రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి తో కలిసి ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు యువకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున బీజేపీ పార్టీలో చేరారు. వారికి ఈటెల రాజేందర్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ముందుగా గ్రామానికి వచ్చిన ఈటెల రాజేందర్ గ్రామస్తులు, బిజెపి నాయకులు డప్పు చప్పళ్లతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కట్కం రాందాస్, బిజెపి నాయకులు ఆదినాథ్, దినేష్ మాటోలియా, లోక ప్రవీణ్ రెడ్డి, మయూరి చంద్ర, విజయ్, పాయల్ శరత్, నాయకురాళ్లు ధోనే జ్యోతి, గంగమణి, పలువురు కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆవులలో ముద్ద చర్మవ్యాధి
# ప్రాణాంతకం



వట్టిచెరుకూరు: ఆవులలో విస్తరిస్తున్న ముద్ద చర్మవ్యాధి ప్రాణాంతకమని జిల్లా పశు వైద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. చింతాపల్లిపాడు పశు వైద్యశాలలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించి బుధవారం మాట్లాడారు. ఈ వ్యాధికి గురైన అనేక ఆవులు చనిపోతున్నాయని, వైద్యశాలలో లభించే టీకాలతో గోవులను కాపాడుకోవచ్చని చెప్పారు. పశు వైద్య శిబిరంలో 145 పశువులకు ఉచితంగా వైద్యం చేసి మందులు అందించారు.



## పొట్టి డ్రెస్‌లో
# జాన్వీ కపూర్ అదుర్స్

జాన్వీ కపూర్ చాలా తక్కువ సమయంలో తన శక్తివంతమైన నటనతో ప్రపంచవ్యాప్తంగా ప్రజల హృదయాలను గెలుచుకుంది. ఎలాంటి పాత్రకైనా తనని తాను మలచుకోగలనని ప్రతి పాత్రతో నిరూపించుకుంటూ వస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆమె ప్రతి సినిమా కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. తన సినిమాలే కాకుండా, నటి తన లుక్స్ కారణంగా కూడా తరచుగా చర్చలో ఉంటుంది. ప్రతి అవతార్‌లో అభిమానుల నుండి చాలా ప్రేమను పొందారు. సోషల్ మీడియా ద్వారా కూడా తన అభిమానులతో కనెక్ట్ అవ్వడానికి జాన్వీ తన వంతు ప్రయత్నం చేస్తుంది. అటువంటి పరిస్థితిలో, ఆమె తరచుగా తన వృత్తి జీవితం నుండి వ్యక్తిగత జీవితం వరకు అభిమానులతో సంగ్రహావలోకనం పంచుకుంటుంది. ఇప్పుడు మళ్లీ నటి తన తాజా ఫోటోషూట్ చిత్రాలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ఈ చిత్రాలలో జాన్వీ గ్లామరస్ స్టైల్ మరోసారి కనిపించింది.తాజా ఫోటోలలో, జాన్వి ఆరెంజ్ కలర్ డబుల్ షేడ్ బ్రాడ్ నెక్ షార్ట్ డ్రెస్ ధరించి కనిపించింది. నటి డస్కీ బేస్, నిగనిగలాడే లిప్‌స్టిక్ మరియు స్మోకీ ఐ లుక్‌తో తన రూపాన్ని పూర్తి చేసింది.



## రవితేజ ధమాకా చిత్రం షూటింగ్ పూర్తి

మాస్ రాజా రవితేజ, యంగ్ బ్యూటీ శ్రీలీల జంటగా నటిస్తున్న "ధమాకా" మూవీ షూటింగ్ ఎప్పటినుండో జరుగుతుంది. లేటెస్ట్ అప్డేట్ ప్రకారం, ఈ మూవీ షూటింగ్ పార్ట్ మొత్తం పూర్తయిపోయింది. ఇకపై, ఎక్జయిటింగ్ అప్డేట్స్ కోసం ఎదురు చూస్తూ ఉండండి ... అంటూ మేకర్స్ అఫీషియల్ ఎనౌన్స్మెంట్ చేసారు.నక్కిన త్రినాధరావు ఈ సినిమాకు దర్శకుడు కాగా, భీమ్స్ సంగీతం అందిస్తున్నారు. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ , పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు.